# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 01 ఫిబ్రవరి 2025


## పెండింగ్ కేసులను పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

కడప, జనవరి 31 : ప్రభాతవార్త



జిల్లాలోని పెండింగ్ లో వున్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని లా ఆఫీసర్స్, రెవెన్యూ అధికారు లను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని బోర్డ్ రూమ్ హాల్లో పెండింగ్ కేసులపై లా ఆఫీసర్స్‌తో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు,లా ఆఫీసర్స్,ఆర్డీవోలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ జిల్లాలో వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. తాహసిల్దార్ల స్థాయిలో పెండింగ్లో ఉన్న కేసుల వెంటనే సమీక్ష చేయాలని ఆర్డీవోలను ఆదేశించారు. కేసులకు సంబంధించి పూర్తి ప్రణాళికలు సిద్ధం చేసుకుని అందుకు అనుగుణంగా లా ఆఫీసర్స్‌తో సమన్వయం చేసుకుంటూ పని చేయాలన్నారు.ప్రతినెల చివరి శుక్రవారం అధికారులతో సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కడప ప్రభుత్వ ప్లీడర్ శివశంకర్ రెడ్డి, ప్రొద్దు టూరు అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్ పవన్ కుమార్‌రెడ్డి, బద్వేల్ అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్ సూర్యనా రాయణరెడ్డి, మైదుకూరు అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్ నరసింహ శర్మ, బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్, పులివెందుల ఆర్డీవో చిన్నయ్య, జమ్మలమడుగు ఆర్డిఓ సాయిశ్రీ, కలెక్టరేట్‌సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.




## అర్జీదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి

రాయచోటి, జనవరి 31ప్రభాత వార్త

ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అధికారులు ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చే అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. అన్నమయ్య జిల్లాలో ఎక్కువగా భూ సమస్యలు ఉన్నాయని భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపల పరిష్కరించాలన్నారు. రాబోయే రోజులలో రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని ఇందుకు సంబంధిత అధికారులందరూ ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.



## కడపలోనే మహానాడు !!

### టిడిపి పోలీస్ బ్యూరో నిర్ణయం

రాజంపేట అర్బన్ జనవరి31 ప్రభాతవార్త




కడప జిల్లాలోనే మహానాడు నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ పోలీస్ బ్యూరో నిర్ణయం తీసుకొంది. మహానాడు రెండురోజులు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు శుక్రవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.గత ప్రభుత్వ హయాంలో జరిగిన జిల్లాల పునర్విభజన సరిదిద్దాలని కూడా టిడిపి పోలిట్ బ్యూరో సమావేశంలో జిల్లాల పునర్విభజన చర్చ జరిగిందని తెలుస్తోంది. మహనాడు నిర్వహించడం వెనుక పార్టీని జిల్లాలో మరింత పటిష్టం చేసేందుకు అని తెలిసింది. టిడిపి చరిత్రలోనే ఈ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు జిల్లాలో కైవసం చేసుకుంది. దీనిపై పట్టు విడవకుండా మరింత పట్టు సాధించేందుకే మహానాడు నిర్వహించాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా జిల్లాలో చేపట్టనున్న అభివృద్ధికి సంబంధించి రూట్ మ్యాప్ కూడా సిద్ధమైనట్టు సమాచారం. మహానాడులోనే కీలక ప్రకటనలు వెలువడే అవకాశం ఉందని తెలుస్తోంది. జగన్ సొంత జిల్లాలో మహానాడు నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం వెనుక కీలక చర్చలు జరినట్టు తెలుస్తోంది.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పూర్తి

సంబేపల్లి, జనవరి31 ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంబేపల్లి మండలంలో పర్యటన సందర్భంగా ఏర్పాట్లు పక్కాగా, పకడ్బందీగా ఉండాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అధికారులకు సూచించారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం సంబేపల్లి మండలంలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా హెలిప్యాడ్, భోజన వసతులు, ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరణ తదితర పనులను మంత్రివర్యులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 1వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందేపల్లి మండలంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి హెలిపాడ్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా సందేపల్లి మండలంలో ఆవిష్కరించే ఎన్టీఆర్ విగ్రహాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనకు వచ్చే విఐపిలకు అధికారులకు, తదితరులకు భోజన వసతులు గురించి పరిశీలించారు. ముఖ్యమంత్రి హెలిపాడ్ దిగినప్పటి నుంచి తిరిగి వెళ్లే వరకు ఎటువంటి చిన్న సమస్య కూడా తలెత్తకుండా అధికారులు ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేసి సీఎం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. సీఎం పర్యటనలో ఎటువంటి సమస్యలున్న వెంటనే తమకు తెలియజేసి పరిష్కరించుకోవాలన్నారు.



## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

దువ్వూరు, జనవరి 31, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కానగూడూరు గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వేల్పుల సుబ్బరాయుడు(28) అనే యువకుడు మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి..కానగూడూరుకు చెందిన సుబ్బరాయుడు గురువారం రాత్రి తన ఆటోలో చాగలమర్రికి వెళ్లి తిరిగి వస్తుండగా కానగూడూరు వద్ద లింక్ రోడ్డు సమీపంలో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో సుబ్బరాయుడు రోడ్డు ప్రక్కన పడి అతనిపై ఆటో పడింది. దీంతో కుటుంబ సభ్యులు సుబ్బరాయుడు ఇంటికి రాకపోవడంతో చాగలమర్రి, కానగూడూరు మధ్య గాలించారు. ఎటువంటి ఆచూకి లేదు. శుక్రవారం ఉదయాన్నే గ్రామస్థులు లింక్ రోడ్డు వెంబడి వెల్తూ ఆటో కింద పడి ఉండటాన్ని గమనించారు. వెంటనే ఆటోను కదిలించి చూడగా సుబ్బరాయుడు మృతదేహం ఉన్నది. గ్రామస్థులు వెంటనే వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. తల్లి లక్ష్మిదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ వినోద్‌కుమార్ తెలిపారు.

## నేడు పింఛన్లు పంపిణి

దువ్వూరు, జనవరి 31, ప్రభాతవార్త:

మండల పరిధిలోని 15గ్రామ సచివాలయాల పరిధిలో శనివారం పింఛన్ల పంపిణీకి ఏర్పాట్లు చేసినట్లు ఎంపీడీఓ రామకృష్ణ తెలిపారు. మండలంలో 7239మందికి 3కోట్ల 5లక్షల రూపాయలు పింఛన్ల డబ్బును ఇప్పటికే సచివాలయ సిబ్బందికి అందజేశామన్నారు. 120మంది ఉద్యోగస్థులు శనివారం ఉదయాన్నే ఇంటింటికి వెళ్లి పింఛన్ల పంపిణి చేస్తామన్నారు. 1వ తేది అందుబాటులో లేని వారికి 3వ తేదిన పింఛన్లు అందజేస్తారని పేర్కొన్నారు. లబ్దిదారులు ఇళ్ల వద్దనే ఉండి పింఛన్ డబ్బులు తీసుకోవాలని కోరారు.

## మాదకద్రవ్యాల వల్ల భవిష్యత్తు అంధకారం




చాపాడు, జనవరి 31, ప్రభాతవార్త:

మాదకద్రవ్యాల వల్ల భవిష్యత్తు అంధకారం అవుతుందని, పిల్లలపై తల్లి దండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రొద్దుటూరు ఫ్యాక్షన్ జోన్ ఇన్స్‌స్పెక్టర్ రమణారెడ్డి, చాపాడు ఎస్ఐ చిన్న పెద్దయ్యలు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు చాపాడు మండలంలోని పల్లవోలు గ్రామంలోని సీబీఐటి ఇంజనీరింగ్ కళాశాలలు శుక్రవారం యాంటి డ్రగ్స్ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని ప్రొద్దుటూరు ఫ్యాక్షన్ జోన్ ఇన్స్‌స్పెక్టర్ రమణారెడ్డి, చాపాడు ఎస్ఐ చిన్న పెద్దయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ నేడు సమాజంలో యువతీ యువకులు మత్తుకు అలవాటు పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని, అంతేకాక చిన్నచిన్న పరిశ్రమలలో పనిచేసే కార్మికులు, కూలీలు వాటికి అలవాటు పడి కుటుంబాలు చిన్నా భిన్న అయ్యే పరిస్థితులు దాపరిస్తున్నాయన్నారు. దేశంలో ఎక్కడైనా రాష్ట్రాలు అభివృద్ధి చెందాలంటే యువత ప్రధానం అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, హోం మంత్రి అనిత డ్రగ్స్ రహిత రాష్ట్రంగా చేయాలన్న సంకల్పంతో ఉన్నారని మనమందరం సమిష్టిగా వాటిని రూపుమాపే విధంగా ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఇంజనీరింగ్ విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాబ్ మేళాకు విశేష స్పందన

రైల్వే కోడూరు జనవరి 31 ప్రభాత వార్త:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా కార్యాలయం డి ఆర్ డి ఏ సిడాఫ్ గ్లోబల్ సర్వీసెస్ ట్రస్ట్ సంస్థల ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ కె పార్థసారథి జాబ్ మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లేస్మెంట్ ఆఫీసర్ పి పెంచలయ్య మాట్లాడుతూ జాబ్ మేళా ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు చూపిస్తున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిరుద్యోగ యువత అభివృద్ధిలోకి రావాలన్నారు. ప్రతి నెల రైల్వేకోడూరులో జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని నిరుద్యోగ యువత వారి వివరాలను గ్లోబల్ సర్వీసెస్ ట్రస్ట్ కార్యాలయంలో నమోదు చేసుకుంటే ఉద్యోగ అవకాశాలు తెలుపుతామని ట్రస్ట్ చైర్మన్ పార్థసారథి తెలిపారు. ప్రస్తుత శుక్రవారం 28 మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయని పార్థసారథి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ కె జగదీశ్వర్ రెడ్డి, ఎస్బిఐ క్రెడిట్ కార్డు చిన్ని కృష్ణ, యాక్సిస్ కంపెనీ బ్యాంక్ బి ఎం ప్రసాద్, ట్రస్టు కోఆర్డినేటర్లు లోకేష్ పల్లవి నిరుద్యోగ యువత తదితరులు పాల్గొన్నారు.

## పాత బజారు రోడ్లకు మహర్దశ



రైల్వేకోడూరు జనవరి 31 ప్రభాత వార్త:

పట్టణంలోని పాత బజార్ కు వెళ్లే రోడ్డు గత కొన్ని సంవత్సరాలుగా ఇరుకు రోడ్లుగా ఉన్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో ఉమ్మడి పార్టీకి చెందిన నాయకులు సమస్యను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లగా ఎట్టకేలకు శుక్రవారం పంచాయతీ ఈవో ప్రసాద్ రావు అధ్యక్షతన రోడ్డుకు మరమ్మతులను చేపట్టారు. ముఖ్యంగా కొన్ని సంవత్సరాలుగా పాత బజారుకు వెళ్లే వాహనాలు కానీ, ద్విచక్ర వాహనాలు గాని వెళ్లాలంటే ఇరుక రోడ్డుతో నానా అవస్థలు పడుతున్న సందర్భంలో శుక్రవారం ఇరుకు రోడ్లను వెడల్పు చేసి పూర్తిస్థాయిలో వాహనదారులకు సౌలభ్యంగా రోడ్డును నిర్మిస్తున్నట్లు ఈవో ప్రసాద్‌రావు తెలిపారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులుగా ముక్కా

రైల్వే కోడూరు జనవరి 31 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు కృష్ణ జిల్లాలలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులుగా బాపట్ల నియోజకవర్గానికి కడప జిల్లా కడప జిల్లా కుడా చైర్మన్, రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డిని ఎంపిక చేసినట్లు ఆయన విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా రూపానంద రెడ్డి మాట్లాడుతూ తనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనపై నమ్మకంతో ఈ అవకాశాన్ని ఇవ్వడం పూర్వజన్మ సుకృతమని తాను జీవించి ఉన్నంతకాలం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి జీవితాంతం రుణపడి ఉంటానని రూపానంద రెడ్డి విలేకరులకు తెలిపారు. అనతి కాలంలోనే తనపై ఇంత నమ్మకం ఉంచిన బాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అట్లూరు పోలీస్ స్టేషన్ తనిఖీ

అట్లూరు జనవరి 31 ప్రభాత వార్త :



బద్వేల్ రూరల్ సీఐ నాగభూషణం యాదవ్ శుక్రవారం అట్లూరు పోలీస్ స్టేషన్ను తనిఖీ చేశారు. పెండింగ్ కేసుల వివరాలను ఎస్సై రామకృష్ణ ని అడిగి తెలుసుకున్నారు. సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా బద్వేల్ రూరల్ సీఐ నాగభూషణ్ యాదవ్ మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి శాంతి భద్రతలపై నిఘా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రామకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ రెడ్డి, సిబ్బంది భాస్కర్, శీను, శేఖర్, చంద్రలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు





బ్రహ్మంగారిమఠం జనవరి 31 ప్రభాతవార్త :

మండల కేంద్రము లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం అంగరంగ వైభవంగా వాసవి అమ్మవారి ఆత్మార్పణ కార్యక్రమం నిర్వహిస్తున్నమని అధ్యక్షుడు బన్నూరి కృష్ణమూర్తి, యువజన సంఘం అధ్యక్షుడు యాదాళ్ల వెంకట సుబ్బయ్య, తెలిపారు. తెల్లవారుజామున మూలవిరాట్ అమ్మవారి విగ్రహానికి పంచామృతాభిషేకం తదుపరి ఆర్యవైశ్య మహిళలచే 102 కలశములతో జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవస్థానం మరియు ఈశ్వరి మహాదేవి గుడి ఆవరణ చుట్టు ప్రదక్షణ చేసి అనంతరం మండపానికి చేరుకుని శ్రీ మహాగణపతి పూజ రక్షాబంధనం సోడసోపోచారమహాన్యాస పూజ కార్యక్రమాలు రుద్రాభిషేకం పూజా నిర్వాహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ అధ్యక్షులు బన్నూరు కృష్ణమూర్తి దంపతులు మరియు సంఘం సభ్యులు కలిసి చండి మహా హోమం కార్యక్రమాలు నిర్వహించారు లోక శాంతి కొరకు 102 గోత్రములు కలిగిన వైశ్య కులదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరికి భక్తిశ్రద్ధలతో మాఘ శుద్ధ విదియ రోజు ఆత్మార్పణ పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. టీడీపీమండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి యువ నాయకులు కానాల మల్లికార్జునరెడ్డి యల్లటూర్ సాంబశివరెడ్డి చేతులు మీదుగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి వారిని శాలువా పూలమాలతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం సభ్యులు భక్తిశ్రద్ధలతో తమ కులదైవమైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరుని మనసున స్మరించుకుంటూ గుండ ప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుంకుసురేష్, దుగ్గి శెట్టి వెంకటేశ్వర్లు, గురవయ్య, సుంకు నాగేశ్వర రావు, మాకం సుధాకర్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు మహిళలు తదితరులు పాల్గన్నారు.

## బడ్జెట్ సమావేశం ముగిసిన అనంతరం వెళ్లిపోయిన చైర్పర్సన్

ప్రజా సమస్యలపై చర్చించాలని చైర్మన్ కోరిన ఎమ్మెల్యే వరద... ప్యానల్ చైర్మన్ తో ముగిసిన మున్సిపల్ సాధారణ సమావేశం

ప్రొద్దుటూరు జనవరి 31 ప్రభాతవార్త

పురపాలక సంఘం బడ్జెట్‌కు సంబంధించిన ప్రత్యేక సమావేశం శుక్రవారం చైర్పర్సన్ భీమనపల్లి లక్ష్మీదేవి నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. బడ్జెట్ సమావేశం ముగిసిన అనంతరం చైర్ పర్సన్ లక్ష్మీదేవి అర్థాంతరంగా సమావేశాన్ని వాయిదా వేస్తూ వెళ్ళిపోతుండగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి మాట్లాడుతూ గత రెండు నెలలుగా మున్సిపల్ సమావేశం వాయిదా పడుతూనే వస్తుందని మున్సిపాలిటీ పరిధిలో ప్రజా సమస్యలు చర్చించాల్సినవి చాలా ఉన్నాయని ప్రజా సమస్యలపై చర్చించేందుకు సాధారణ సమావేశాన్ని కొనసాగించాలని చైర్పర్సన్ కోరారు. తక్షణమే కూటమి మరియు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు చైర్పర్సన్ ప్రజా సమస్యలపై చర్చించేందుకు సమావేశం కొనసాగించాలని చైర్పర్సన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. మున్సిపల్ నిబంధనలను మేరకు మొత్తం కౌన్సిల్ సభ్యులలో 1/3 శాతం సభ్యులు ఉంటే కౌన్సిల్ కొనసాగించవచ్చు అన్న నిబంధనలతో మున్సిపల్ కమిషనర్ కౌన్సిల్ సభ్యుల ఆమోదంతో సీనియర్ కౌన్సిలర్ అయిన వంగనూరు మురళీధర్ రెడ్డిని ప్యానెల్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం పానల్ చైర్మన్ వంగనూరు మురళీధర్ రెడ్డి అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సాధారణ సమావేశంలో అధికారులు పొందుపరిచిన 51 అంశాలలో 43 అంశాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. అంతకుముందు చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు అధ్యక్షతన జరిగిన బడ్జెట్ సమావేశంలో పొందుపరచిన బడ్జెట్ను 35 మందితో కూడిన కౌన్సిల్ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. 2024 2025 సంవత్సరానికి సవరించిన బడ్జెట్ మేరకు ప్రారంభం నిలువ 4,08,31,363 కోట్లు కాగా జాములు 71,93,86, 00 కోట్లు గా ఉన్నాయని ఖర్చులు 71,05,9500 గా ఉండగా నిలువ 4,96,22,363 ఉందన్నారు. హలో 2025 26వ సంవత్సరమునకు సవరించిన బడ్జెట్ మేరకు ప్రారంభపు నిలువ 4,96,22,363 కోట్లు కాగా జమలు 90,51,11,000 కోట్లు అని ఖర్చులు 90,7780,000 కోట్లు అని నిలువ 4,69,53,363 కోట్లుగా ఉందన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు 13వ వార్డు కౌన్సిలర్ మరోసారి అక్రమ కట్టడాలపై అధికారులను ప్రశ్నించారు. ప్రతి వంశీ సమావేశంలో అక్రమ కట్టడాలను నిలిపివేయాలని కోరుతున్న అధికారుల నుండి ఎలాంటి స్పందన లేదని తెలిపారు వెంటనే అక్రమ కట్టడాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక చైర్మన్ అధికారులను ఆదేశించారు. అలాగే ప్రధానమైన కూరగాయల మార్కెట్ ఆవరణలో భూములు నిర్మించేందుకు అధికారులు పొందుపరచిన అంశాన్ని పానల్ చైర్మన్ అధ్యక్షతన పాలకమండలి ఏకగ్రీవంగా రద్దు చేసింది.






### కౌన్సిలర్లకు ప్రాధాన్యత కల్పించండి : వరద

ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని ప్రజల చేత ఎన్నికైన కౌన్సిలర్లకు తగిన ప్రాధాన్యత కల్పించి తక్షణమే వారి పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అధికారులను ఆదేశించారు. గత వైసిపి ప్రభుత్వ పాలనలో అధికారుల పనితీరు కేవలం ఒకే పార్టీకి అనుగుణంగా పనిచేశారని అన్నారు కానీ కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రతి కౌన్సిలర్ కి తగిన ప్రాధాన్యత కల్పించి వారు లేవనెత్తిన ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. మున్సిపల్ చట్టాలు ఏ ఒక్కరికి సొంతం కాదని ప్రజాస్వామ్యంలో అందరికీ ప్రాధాన్యత ఉందన్నారు అందుకే మున్సిపల్ నిబంధనల మేరకు 1/3 సభ్యులకు ప్యానల్ చైర్మన్ ఎన్నుకొని సాధారణ సమావేశం నిర్వహించి ప్రజా సమస్యలు కూలంకషంగా చర్చించి అనేక పనులకు ఆమోదం తెలిపామన్నారు. ప్యానల్ చైర్మన్ వంగనూరు మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ కౌన్సిలర్లు ప్రజా సమస్యలపై అధికారులకు దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరించేందుకు కౌన్సిలర్లకు అవకాశం కల్పించాలన్నారు. అక్రమ కట్టడాలను అరికట్టి నిర్మాణాలను తక్షణమే నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

### నిబంధనల మేరకే సాధారణ సమావేశం

మున్సిపల్ నిబంధనల మేరకు మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారు. గత రెండుసార్లు సాధారణ సమావేశం రద్దు అయిన నేపథ్యంలో ప్రజా సమస్యల పరిష్కారం దృష్ట్యా చైర్పర్సన్ సమావేశాన్ని వాయిదా వేసినా సమావేశంలో 1/3 సభ్యులు ఉంటే సమావేశాన్ని నిర్వహించ వచ్చని తెలిపారు. అందులో భాగంగానే శుక్రవారం జరిగిన మున్సిపల్ సమావేశంలో చైర్ పర్సన్ అధ్యక్షతన జరిగిన బడ్జెట్ సమావేశానికి 35 మంది సభ్యులు హాజరు కాగా పానల్ చైర్మన్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి 19 మంది సభ్యులు హాజరయ్యారు అన్నారు ఈ సాధారణ సమావేశంలో కౌన్సిల్ ఆమోదం తెలిపిన అంశాలన్నీ ఆమోదం పొందుతాయని తెలిపారు.

## ఆక్రమిత భూములను ఎన్టీఆర్ గృహ లబ్ధిదారులకు కేటాయించాలి

బద్వేలు, జనవరి 31 , ప్రభాతవార్త



బద్వేలు, గోపవరం మండలాల పరిధిలో ఆక్రమణకు గురైన అత్యంత విలువైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని ఎన్టీఆర్ గృహ లబ్ధిదారులకు ఇంటి స్థలాలు కేటాయించాలని శుక్రవారం సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ నాయకులు బద్వేల్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్డిఓ చంద్రమోహన్ వినతి అందించారు. అనంతరం ఆ పార్టీ జిల్లా నాయకులు చంద్రశేఖర్ మాట్లాడుతూ మాట్లాడుతూ బద్వేల్ పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతున్న సమయంలో పట్టణానికి చుట్టుపక్కల ఉన్న బద్వేలు, గోపవరం మండలాల్లోని అనేక అత్యంత విలువైన ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురయ్యాయని, ఈ విషయాలన్నిటినీ పూర్వ అధికారులకు ఎన్నిసార్లు తెలియజేసిన ఫలితం లేదని కనీసం ఇప్పటి అధికారులైన తక్షణమే స్పందించి ప్రధాన రహదారులను ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూములను పరిరక్షించి, ఆయా భూములను కూటమి ప్రభుత్వం చేపడుతున్న ఎన్టీఆర్ గృహ సముదాయాలకు కేటాయించాలని కోరారు. అలాగే బద్వేలు గోపవరం మండలాల పరిధిలో జరిగిన భూ అవకతవకలపై ఆర్డీవో గారి దృష్టికి తీసుకురావడం జరిగిందని వారు తెలిపారు. పట్టణం చుట్టుపక్కల స్థలాల విలువ లక్షల రూపాయలు పలుకుతుండడంతో తాము కష్టపడి సంపాదించుకున్న కొద్దిపాటి డబ్బుతో స్థలాలను కొనుగోలు చేయలేక వేలకు వేల రూపాయలు బాడుగలు చెల్లించుకోలేని పరిస్థితుల్లో నేడు కార్మికులు పేద ప్రజలు ఉన్నారని, నేటి కూటమి ప్రభుత్వం ఇండ్లు లేని పేదలకు ఇంటి స్థలంతో పాటు గృహ నిర్మాణం కూడా చేసి ఇస్తామని ప్రకటించడంతో వేలాదిమంది అర్హులైన పేదలు దరఖాస్తులు చేసుకుని ఆశగా ఎదురుచూస్తున్నారని వారు తెలిపారు. అధికారులు స్పందించి అర్హులకుఇంటి స్థలాలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు జకరయ్య, చంద్రమోహన్ రాజు ఏరియా నాయకులు అనిల్, కే బాబు,జయరామరాజు, చంద్రపాల్, మేరుగచెన్నయ్య, గాయాల చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు

## భూ వివాదంలో కుటుంబంపై దాడి

మదనపల్లెక్రైమ్, జనవరి 31 ప్రభాతవార్త

భూ వివాదం కారణంగా కుటుంబంపై దాడి చేసిన సంఘటన శుక్రవారం నిమ్మనపల్లె మండలంలో జరిగింది. వెంకన్న వారి పల్లె పంచాయతీ కత్తిరి వారి పల్లెకు చెందిన, పి మల్లికార్జున, శివ ల మధ్య మూడు సంవత్సరాలుగా భూమికి సంబంధించి వివాదం నడుస్తోంది. అందుకు సంబంధించి ఇరువర్గాలు కోర్టుకు వెళ్లారు. ప్రస్తుతం కోర్టులో వివాదం విచారణ దశలో ఉంది. అయితే సదరు భూమిలో పి మల్లికార్జున కుటుంబం ఉలవల పంట సాగు చేసింది. అయితే శుక్రవారం శివ తన తల్లి గంగులమ్మ, మరి కొందరితో కలిసి ఉలవల పంట పొలం పైకి గొర్రెల మందను వదిలారు, ట్రాక్టర్ తో భూమి దున్నేందుకు ప్రయత్నించారు. దీంతో పి మల్లికార్జున వర్గీయులు అడ్డుకునేందుకు ప్రయత్నించగా, శివ అతని తల్లి గంగులమ్మ, దేవర మల్లికార్జున, విశ్వనాథ, వాసు, వెంకటేశు తదితరులు పి మల్లికార్జున కుటుంబంపై కర్రలతో దాడి చేశారు. దాడిలో పి మల్లికార్జున(60) తో పాటు అతని కుటుంబ సభ్యులు ఎర్రమ్మ (75) సంపూర్ణమ్మ (55) భార్గవ్ (10) లకు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు బాధితులను మదనపల్లి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు

## అనుమతి లేని పాఠశాలకు నోటీసులు

బద్వేలు, జనవరి 31 ప్రభాతవార్త

ప్రభుత్వ అనుమతులు లేకుండా నడపబడుతున్న లిటిల్ ఫ్లవర్ పాఠశాల యాజమాన్యానికి డిప్యూటీ డిఇఓ శుక్రవారం నోటీసులు అందజేశారు. గత ఆరు నెలల నుండి నుంచి అనుమతులు లేకుండా నడుపుతున్న లిటిల్ ఫ్లవర్ స్కూల్ యాజమాన్యానికి కడప జిల్లా డిప్యూటీ డీఈఓ పాఠశాలను సందర్శించి అనుమతులు లేకుండా తరగతులు నిర్వహిస్తున్న పాఠశాల యాజమాన్యానికి షోకాజ్ నోటీసులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనుమతులు ఉన్నచోట కాకుండా, ఎదురుగా ఉన్న సాయి సరిత స్కూల్ యాజమాన్యానికి తరగతులకు ఆటంకం కలిగించడం తగదని, తప్పక లిటిల్ ఫ్లవర్ స్కూల్ ఎక్కడ అనుమతుందో అక్కడికే వెళ్లాలని, లేదంటే స్కూల్ యొక్క అనుమతులు పూర్తిగా రద్దు చేయబడుతుందని దానికి సంబంధించిన నోటీసులు అందజేయడం జరిగిందన్నారు. ఈయన వెంట గోపవరం ఎంఈఓ చెన్నయ్య , తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ ఇండియాలోనే లయన్స్‌క్లబ్ ఐ హాస్పిటల్‌కు ప్రత్యేక గుర్తింపు

మదనపల్లి, జనవరి 31 ప్రభాతవార్త.




సౌత్ ఇండియా లోనే లయన్స్ క్లబ్ ఐ హాస్పిటల్‌కు ప్రత్యేక గుర్తింపు దక్కించు కొంది. ప్రజలకు సేవా కార్యక్రమాలను అందించడం కోసం లయన్స్ క్లబ్ 45 ఏళ్ల క్రితం ఆవిర్భవించి తన ప్రయాణం నిర్విఘ్నంగా కొనసాగిస్తోంది. ఇందులో భాగంగా గురువారం రాత్రి మదనపల్లి లో లయన్స్ క్లబ్ ఆవిర్భావ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. అంతకుముందు ఉదయం నుంచి సాయంత్రం వరకు లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ చంద్ర హెచ్ రెడ్డి క్షేత్రస్థాయి పర్యటన జరిగింది. ఇందులో భాగంగా జోన్ చైర్మన్ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి కలసి ఇందులో భాగంగా కలకడ, పీలేరు, సదుం క్లబ్స్ పనితీరు, అవి నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు పరిశీలించడం జరిగింది. అనంతరం స్థానిక అక్షయ హోటల్ నందు లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ నివేదిక ఆధ్వర్యంలో ప్రారంభమైన మదనపల్లి లయన్స్ క్లబ్ 45 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా 32 మందితో ప్రారంభమైన మదనపల్లి లయన్స్ క్లబ్ సేవలు దశల వారీగా విస్తరిస్తు నేడు 62 మంది సభ్యులతో సేవలు అందిస్తూ ప్రత్యేక గుర్తింపు ను సొంతం చేసుకొంది. అదే క్రమంలో 2009 లో లయన్స్ క్లబ్ లో అదనంగా ఐ హాస్పిటల్ ను ప్రారంభించారు. అప్పటి నుండి ఇప్పటి వరకు వేలాది మంది కి ఉచిత కంటి ఆపరేషన్లు చేసి కంటి వెలుగులు ప్రసాదించిన ఘనత ను సొంతం చేసుకొని దక్షిణ భారత దేశం లోనే ప్రత్యేక స్థానం లో నిలిచింది. ఈ నేపథ్యంలో మదనపల్లి మాజీ లయన్స్ క్లబ్ అధ్యక్షులు గా, ప్రస్తుతం లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ గా కొనసాగిస్తున్న సేవలను గుర్తించి డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి కి రెండు ఇంటర్నేషనల్ అవార్డు లను డిస్ట్రిక్ గవర్నర్ చేతులు మీదుగా అందుకొన్నారు. ఈ సందర్భంగా లయన్స్ ఐ హాస్పిటల్ చైర్మన్ భాస్కర్ నాయుడు మాట్లాడుతూ మదనపల్లి మరియు పరిసర ప్రాంతాల్లో పేద ప్రజలు దృష్టి లోపాలతో ఇబ్బంది పడకుండా కంటి వెలుగులు అందించి వారి కుటుంబాల్లో చీకట్లు ప్రారద్రోలే ఉద్దేశ్యంతోనే ఉచిత కంటి వైద్య సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ అశ్వర్త నారాయణ్ స్వామి, రెండవ డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ ప్రతాప్ యాదవ్, డిస్ట్రిక్ట్ కాబినెట్ సెక్రటరీ సుధామన్ రెడ్డి, ఏడిసియస్ గౌతమ్ రెడ్డి, సంజీవరెడ్డి, రాజేంద్ర ప్రసాద్, రిజియన్ ఛైర్పర్సన్ మనోజ్ కుమార్ రెడ్డి, లయన్స్ ఐ హాస్పిటల్ చైర్మన్ భాస్కర్ నాయుడు, లయన్స్ సర్వీస్ ట్రస్ట్ సెక్రటరీ కెయస్‌యస్ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## చెన్నంపల్లె చెరువు సుందరీకరణకు ఏర్పాట్లు

బద్వేలు , జనవరి 31, ప్రభాతవార్త :

చెన్నంపల్లె చెరువు సుందరీకరణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎల్ఎస్‌పీ డ్యాం చైర్మన్ ఈగ వెంకటరమణారెడ్డి, టీడీపీ నాయకులు రితేష్‌రెడ్డి కోరారు. అనంతరం రితేష్‌రెడ్డి, ఎల్ఎస్‌పీ డ్యాం చైర్మన్‌తో కలిసి చెరువును పరిశీలించారు. చెరువు చుట్టూ ఉన్న కంపచెట్లను తొలగించారు. చెన్నంపల్లె చెరువును మిని ట్యాంక్ బండ్‌లా ఏర్పాటు చేస్తేసుందరీకరంగా ఉంటుందని ఎల్ఎస్‌పీ డ్యాం చైర్మన్ ఈగ వెంకటరమణారెడ్డి రితేష్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. మొదటగా చెరువులో ఉన్న కంపచెట్లు తొలగించాక సుందరీకరణకు అవసరమైన ప్రతిపాధనలు పంపిప్రత్యేక నిధులతో సుందరీకరణపై దృష్టిపెడతామని తెలిపారు.

## రూ.8 లక్షలు ఎక్స్‌గ్రేషియా

రాయచోటి, జనవరి 31 ప్రభాతవార్త



రాయచోటి నియోజకవర్గం లోని సంబేపల్లి మండలం లో సోమవరం గ్రామానికి చెందిన శెట్టిపల్లి శంకరమ్మ మరియు శెట్టిపల్లి మల్లేశ్వరి గతంలో పిడుగుపాటుకు గురై మృతి చెందడం జరిగింది. దీంతో శుక్రవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తమ క్యాంపు కార్యాలయంలో బాధ్యత కుటుంబాలకు ఒక్కొక్కరికి నాలుగు లక్షల రూపాయలు చొప్పున ఎనిమిది లక్షల రూపాయల చెక్కులను మృతి చెందిన మహిళల భర్తలకు అందజేశారు.

## మహాన్ రియల్టర్ బ్రాంచ్ ఆఫీస్ ప్రారంభం

ప్రొద్దుటూరు జనవరి 31 ప్రభాతవార్త



మహాన్ రియల్టర్ డైరెక్టర్లు ఇరగంరెడ్డి అనుదీప్ రెడ్డి, సునీల్ కుమార్ రెడ్డి, పాతకోట శ్రీనివాసులు రెడ్డి సంస్థ బ్రాంచ్ ఆఫీసును శుక్రవారం స్థానిక నందిని క్లాత్ మార్కెట్ లోని ఎఫ్ 4 నందు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెంగళూరు లో తాము ఇప్పటికే 5 అపార్ట్మెంట్ ప్రాజెక్టులను పూర్తి చేశామని, ప్రస్తుతం వైట్ ఫీల్డ్ నందు 6వ ప్రాజెక్టు ను లాంచ్ చేస్తున్నామని ఇక్కడ స్క్వేర్ ఫీట్ ..5999/ కే మార్చి వరకు అందుబాటులో వుందని వివరించారు. అమెనిటీస్ వాల్యూ తొలగించి ఈ ధరకు అందిస్తున్నామని తెలిపారు. కావున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎవరైనా ప్రొద్దుటూరు ప్రజలకు ఆసక్తి వున్న తమ ప్రొద్దుటూరు ఆఫీసులో సంప్రదిస్తే ఫ్రీ సైట్ విజిట్ విత్ వెహికిల్ అండ్ ఫుడ్ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. త్వరలో ప్రొద్దుటూరు లో కూడా ప్రాజెక్ట్ లాంచ్ చేయనున్నామని వివరించారు. మరిన్ని వివరాలకు 8333082809 నెంబర్ ను సంప్రదిమచాలని సూచించారు. ఈ సందర్భంగా బ్రాంచి ఆఫీసును టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, టిడిపి నాయకులు బచ్చల వీరప్రతాప్, సినీ హబ్ అధినేత బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి తదితరులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు బ్రాంచ్ మేనేజర్ ఇరగం రెడ్డి శ్రీనివాసులు రెడ్డి, రామచంద్రారెడ్డి, జయరామి రెడ్డి, ఎల్ సి పి కొండారెడ్డి పాల్గొన్నారు.

## పౌర హక్కుల దినోత్సవం విజయవంతం

సుండుపల్లి, జనవరి31,ప్రభాతవార్త:



మండలంలో ప్రభుత్వ ఆదేశానుసారం మండల టీమ్ (తహసీల్దార్, ఎమ్‌పిడిఒ, సబ్ ఇన్స్పెక్టర్) కలిసి ప్రతి 4వ శనివారం షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలు ప్రాంతాలలో పర్యటించి వారి సామాజిక స్థితి గతులు తెలుసు కొనే సందర్భంగా పెద్దినేనికాల్వ గ్రామం తోటిహరిజనవాడకు తహసీల్దార్ దైవాధీనం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు నాయక్, విఆర్‌ఒలు ప్రసాద్, నరసిం హులు వెళ్లడం జరిగింది. ఇందులో భాగంగా అంటరాని తనం గురించి స్కూల్ నందు, నీటి కుళ్లాయల దగ్గర, దేవాలయం ల దగ్గర అగ్రవర్ణాల నుండి సమస్యలు ఏమైనా ఉన్నాయ అని తహసీల్దార్ వారిని అడిగి తెలుసు కొన్నారు మరియు అంటరాని తనం గురించి గ్రామం లో అవగాహన కల్పించారు.గ్రామ ప్రజలు వారికి ఉన్న అవసరాలు గురించి తహసీల్దార్ కుతెలియజేసారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దైవాధీనం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు నాయక్, విఆర్‌ఒలు ప్రసాద్, నరసింహులు, వి ఆర్ ఎ మల్లికార్జున, పాల రెడ్డెయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ముగిసిన ఉచిత పశువైద్య శిబిరాలు

సుండుపల్లి, జనవరి31,ప్రభాతవార్త:

పశు సంవర్ధక శాఖ సుండుపల్లి మండలంలో తిమ్మసముద్రం పంచాయతీ లో చివరిగా తిమ్మసముద్రం, మాలపల్లి గ్రామాలలో శుక్రవారం రోజున పశు ఆరోగ్య శిబిరాలు ఎర్పాటు చేసి 58 పశువులకు ప్రథమ చికిత్స, 14 గర్భకోశ సమస్య గల పశువులకు, 7 పశువులకు కుత్రిమ గర్భధారణ, 13 పశువులకు సూలు పరీక్ష, 38 పశువులకు 26 దూడలకు 1180 గొర్రెలకు మేకలకు నట్టాల నివారణ మందులు అందజేశారు. ఈ కార్యక్రమం లో డా కె. విజయ కుమార్ సహాయ సంచలకులు, డా రవి కుమార్ నారే రాయచోటి, సుండుపల్లి పశు సంవర్ధక శాఖ సిబ్బంది, గోపాల మిత్రలు పాల్గొన్నారు. అదేవిధంగా మండలం మొత్తం లో 12 రోజులలో 24 గ్రామాలలో పశు ఆరోగ్య శిబిరలను ఏర్పాటు చేసి 660 పశువులకు ప్రథమ చికిత్స , 162 గర్భకోశ సమస్య గల పశువులకు, 80 పశువులకు కుత్రిమ గర్భధారణ, 135 పశువులకు సూలు పరీక్ష, 574 పశువులకు 472 దూడలకు 12339 గొర్రెలకు మేకలకు నట్టాల నివారణ, 3700 గొర్రెలు మేకలకు పారుడు రోగ నివారణ టీకాలు, 776 రైతులకు సేవలను అందించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులుగా కె కె చౌదరి

చిట్వేలి, జనవరి 31, ప్రభాతవార్త:



గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి గుంటూరు కృష్ణాజిల్లాల పరిశీలికలుగా స్థానిక వాసి ఖాదీ బోర్డు చైర్మన్ కస్తూరి కోటేశ్వర చౌదరి (కె కె) కు అవకాశం లభించింది. శుక్రవారం తాను మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మంత్రి లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. వారు ఇరువురి ఆదేశాలతో స్థానిక ఎమ్మెల్యే, నియోజకవర్గ కూటమి నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి పట్టభద్రుల్లో చైతన్యం కల్పిస్తామన్నారు. గుంటూరు మరియు కృష్ణాజిల్లాల గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పెదకూరపాడు నియోజకవర్గ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించి తీరుతామని, శక్తి మేరకు కృషి చేస్తానని కె కె చౌదరి తెలిపారు.

## రోడ్డు భద్రత నియమాలపై అవగాహన ఉండాలి

బద్వేలు, జనవరి 31, ప్రభాతవార్త



రోడ్డు భద్రత నియమాలపై ప్రతి వాహనాదారుడు అవగాహన కలిగి ఉండాలని బిజివేముల వీరారెడ్డి కళాశాల ప్రిన్సిపల్ డా .కె.వెంకట సుబ్బారెడ్డి, బద్వేల్ అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ యం.రాజగోపాల్‌లు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కళాశాల లో ఎన్. ఎస్. ఎస్.(జాతీయ సేవ పథకం) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత నిబంధనల కార్యక్రమములో వారు మాట్లాడుతూ రోడ్డుమీద వాహనములు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడంతో పాటు మద్యం సేవించకూడదని చెప్పారు. మోటారు వాహనముల తనిఖీ అధికారి వి.శేఖర రావు మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా, మైనర్లు వాహనాలు నడపకూడదని, వాహనాలులు నడిపేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, ప్రమాదాలు జరిగిన చోట వీడియోలు తియ్యడం మానివేసి, క్షతగాత్రులకు మానవతా దృక్పథంతో ప్రథమ చికిత్సకు సంభందించిన సహాయసహకారాలు అందించాలని చెప్పారు. వాహనాలు నడిపేటప్పుడు తు.చ. తప్పకుండా రోడ్డు నియమనిబంధనలు పాటించాలని, రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించి ప్రమాదాలను అరికట్టాలని వివరించారు. ఈ కార్యక్రమములో ఎన్ ఎస్ ఎస్ సమన్వయ కర్తలు డా.యం.దొరస్వామి నాయక్,సి.హెచ్.ఈశ్వరయ్య, ఇ.మహేష్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# గండికోట పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు



**కడప, జనవరి 31 : ప్రభాతవార్త**

ప్రపంచ పర్యాటక మ్యాపులో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న గండికోట పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తుండగా మరోవైపు ఒబెరాయ్ సంస్థ ఆతిథ్య సేవల కోసం సిద్ధమవుతోందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో గండికోట పర్యాటక అభివృద్ధిలో భాగంగా సుప్రసిద్ధ ఒబెరాయ్ హోటల్ నిర్మాణానికి సంబంధించి ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ నహర్ జీ, సంబంధిత ప్రాజెక్టు అభివృద్ధి ఏజెన్సీలతో కలిసి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో అత్యంత ప్రాచీన చారిత్రక ప్రాచుర్యం పొందిన పర్యాటక ప్రాంతమైన "గండికోట పర్యాటక కేంద్రం"కు అతి చేరువలోనే జాతీయ రహదార్లు, రైలు మార్గం, విమానయాన రవాణా సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇన్ని సదుపాయాలతో భవిష్యత్తులో ప్రపంచ పర్యాటక రంగాన్ని శాసిస్తుందనడంలో అతిశయోక్తి లేదన్నారు. ఆ దిశగా ఇప్పటికే గండికోట డెవెలప్మెంట్ కమిటీని ఏర్పాటు చేసి అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడం జరుగుతోందన్నారు. మరోవైపు ప్రపంచ పర్యాటకులను ఆకర్షిస్తూ అధునాతన, విలాసవంతమైన, ఉల్లాస భరితమైన సదుపాయాలతో స్టార్ హోటళ్ల సముదాయాన్ని ఏర్పాటు చేసేందుకు పర్యాటకం, హాస్పిటాలిటీ రంగంలో ప్రతిష్టాత్మకమైన ఒబెరాయ్ సంస్థ ప్రణాళికలు రూపొందించిందన్నారు. అందులో భాగంగానే ఆ సంస్థ ప్రతినిధులు, ప్రాజెక్టు కన్సల్టెంట్ ఏజెంట్లతో సమీక్షించడం జరిగిందన్నారు. ఒబెరాయ్ హోటల్స్ ఏర్పాటులో భాగంగా ఆ సంస్థ చేపట్టే నిర్మాణాల వివరాలు, మౌలిక సదుపాయాలైన రోడ్లు, హెలిప్యాడ్, రిసార్ట్ భవనాలను నిర్మించనున్నారు. వీటితోపాటు పర్యాటకంలో ప్రత్యేక ఆకర్షణనిచ్చే వ్యూ పాయిట్స్, వివిధ రకాల క్రీడా ప్రాంగణాలు, జిమ్, స్విమ్మింగ్ పూల్, రెస్టారెంట్, చిల్డ్రన్ ప్లే జోన్, ల్యాండ్ స్కెపింగ్, లైటింగ్, సీటింగ్, లాంటి రిజర్వాయర్ లో వాటర్ జెట్టీలు, బోటింగ్ వంటి సదుపాయాల కల్పన కోసం రూపొందించిన ప్రణాళికలను.. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఒబెరాయ్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ వివరించారు. అనంతరం సంబందిత అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ఒబెరాయ్ హోటల్ (గ్రూప్స్ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ నహర్ జి, జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, జమ్మలమడుగు తహసీల్దార్ శ్రీనివాస రెడ్డి, ఏపీటిడిసి ఎస్.ఈ. ఈశ్వరయ్య, ఎస్టేట్ ఆఫీసర్ రాంప్రసాద్, జిల్లా టూరిజం అధికారి సురేష్ కుమార్, ఇరిగేషన్ అధికారులు, కన్సల్టెంట్స్ శివ, సాజిద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మజాతరలో ఘనంగా పర్వేట తిరుణాల








**లక్కిరెడ్డిపల్లె; జనవరి 31, ప్రభాతవార్త**

మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మజాతరలో శక్రవారం పారావెటు తిరుణాల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంగమ్మ జాతర నెల రోజుల ముందు ప్రతి ఏటా పుష్యమాసంలో వచ్చే చొల్లంగి అమవాస్య తరువాత వచ్చే సాధ్యమి తిది. రోజు ప్రతి ఏడాది మాఘమాసంలో అమ్మవారి చెల్లు వంశీయులు పూజారులు (యాదవులు) తమ ఇంటి నుంచి అమ్మవారి ప్రతి రూపాలైన వేయి, కనులచీర, జాకేట్, వెండికళ్ల కోరలు, అమ్మవారి, చిత్రకన్ను, సామాగ్రిని చెల్లు వంశీయులు గొల్లపల్లె అమ్మవారి ఇంటి నుంచి గురువారం అర్థరాత్రి బ్యాండ్ వాయిద్యాలు, మధ్య అవ వారికి చీరా సార తీకొని గంగమ్మ దేవాలయంలో అప్పగించి శుక్రవారం తెల్లవారు జామున అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేస్తారు. ఉదయం నుంచి సాయ శాంత్రం వరకు భక్తులకు అమ్మవారు దర్శమిస్తారు. ఈ పాలావేటు తిరుణాల రోజున అమ్మవారికి బక్కగొర్రెను బలిచ్చి, పూజలు నిర్వహిస్తాదు ఈ పారాపేటు తిరణాలకు వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్ని అమ్మవారికి మొక్కుబడులు, తీర్చుకుంటారు. బక్కగొర్రెతో తయారుచేసిన ఆహారన్ని భక్తులకు ప్రసాదంగా పంచిపెడతారు జారతలో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు పెడుతారు. దీర్ఘకాలిక రోగాలు ఉన్నవారు, సంతానం లేనివారు, ఈ ( ఆహారం) ప్రసాదం కోసం భక్తులు పెద్దఎత్తున ఎగబడుతారు. ప్రతి ఏటా పారావేటు తిరుణాల రోజు నుంచి గంగమ్మజాతరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు భక్తులకు ఎలాంటి నీ ఇబ్బందులులేకుండా ఆలయ కార్యనిర్వాహణ అధికారి శ్రీనివాసులు అన్ని ఏర్పాటు చేశాయే జాతరలో ఎలాంటి అవాంచనాయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ రవీంద్రబాబు తమ సిబ్బంతో బందోబస్తు ఏర్పాటు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో అమ్మవారి పూజారులు గంగరాజు యాదవ్, దినేష్ యాదవ్‌లు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం

: జైవాసవాంబ ....జైవాసవాంబ అంటూ అగ్నిగుండ ప్రవేశం : విశేష సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు






**బద్వేలు అర్బన్, జనవరి 31, ప్రభాతవార్త :**

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం పురస్కరించుకుని ఆలయ వేద పండితులు సుబ్బనరసయ్య స్వామి బృందం ఆధ్వర్యంలో వివిధ రకాల ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. అనంతరం పలువురు శాశ్వత ఉభయదాతలచే వివిధ రకాల ప్రత్యేక ద్రవ్యాలతో పంచామృతాభిషేక కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా తెల్లవారుజామునుంచే బద్వేలు పట్టణ పరిసర ప్రాంతాల నుంచి విశేష సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని కాయ, కర్పూరం సమర్పించి భక్తులు తమ భక్తిని చాటుకున్నారు. వాసవిమాత అమ్మవారిని దర్శించుకున్న భక్తులందరికీ ఆర్యవైశ్యవర్తక సంఘం కమిటి అధ్యక్షులు కేవి.సుబ్బారావు, సెక్రటరీ నాగరాజ, జాయింట్ సెక్రటరీలు వైభవ్‌ప్రసాద్, సురేష్‌బాబు, ట్రెజరర్ చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్లు చలమయ్య, వెంకటేశ్వర్లు, మరియు పలువురు కమిటి సభ్యులు ఎలాంటి ఆటంకం కలుగకుండా అమ్మవారి దర్శనభాగ్యాన్ని కల్పించారు. అనంతరం సాయంత్రం అగ్నిగుండ ప్రవేశాన్ని నిర్వహించారు. పలువురు భక్తులు చన్నీటి స్నానాలు ఆచరించి సాంప్రదాయ దుస్తులతో జైవాసవాంబ జైవాసవాంబ అంటూ అగ్నిగుండంలో పరిగెత్తుతూ తమ భక్తిని చాటుకున్నారు. రాత్రి అమ్మవారి గుడి ఉత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం పలువురు కమిటి సభ్యులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించడం ఆర్యవైశ్యులకు ఎంతో గర్వకారణంగా ఉందని ఇందుకు ఆర్యవైశ్యులందరూ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారన్నారు. అనంతరం వాసవి అమ్మవారి ఆశీస్సులు ప్రజలకు ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వాసవి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన రితేష్ రెడ్డి



**బద్వేలు అర్బన్, జనవరి 31, ప్రభాతవార్త :**

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం బద్వేలు టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త, యువనేత రితేష్‌రెడ్డి, ఏపీ స్టేట్ ఆర్యవైశ్యవెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య, సీనియర్ న్యాయవాది పీఏఎన్.ప్రసాద్, జిల్లా వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీ కనమర్ల పూటి ప్రసాద్, సీనియర్ నాయకులు మంచూరి సూర్యనారాయణరెడ్డితో పాటు పలువురు నాయకుల చేతుల మీదుగా వాసవిమాత అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ మేరకు వారికి ఆర్యవైశ్యవర్తక సంఘం కమిటి అధ్యక్షులు కేవి.సుబ్బారావు, సెక్రటరీ నాగరాజ, జాయింట్‌సెక్రటరీలు వైభవ్‌ప్రసాద్, సురేష్‌బాబు, ట్రెజరర్ చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్లు చలమయ్య, వెంకటేశ్వర్లు, మరియు పలువురు కమిటి సభ్యులు మహాత్మగాంధీ సర్కిల్‌నుంచి ప్రత్యేక బ్యాండు మేళ తాళాలు, పూర్ణకుంభంతో పలువురు వేద పండితులు వారికి స్వాగతం పలికారు. అనంతరం వాసవిమాత అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించినరితేష్‌రెడ్డితోపాటు పలువురు నాయకులతో పాటు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టువస్త్రంతో సత్కరించివారికి అమ్మవారి ప్రసాదాలు అందించి వాసవిమాత ఆత్మార్పణ దినోత్సవ చరిత్రను తెలిపారు. ఈ సందర్భంగారితేష్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రిలోకేష్; డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్‌కూటమి ప్రభుత్వం ఏర్పడక ముందే ఆర్యవైశ్యులకు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల లోపేఅనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడంతో పాటు అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. ఆర్యవైశ్యుల కులదైవమైన వాసవిమాత ఆత్మార్పణ దినోత్సవం అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రబుత్వం జీవో జారీ చేయడం ఎంతోగర్వకారణంగా ఉందన్నారు. ఆర్యవైశ్యులకు పెద్దపీట వేసిన ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందని, వైశ్యుల వ్యాపార విధానాల వల్లే నేడు రాష్ట్రంలో ఎన్నో ఎగుమతి, దిగుమతులు జరుగుతూ ప్రజలకు ఎంతోఉపయోగకరంగా ఉంటున్నాయని వారి కష్టపడేతత్వాన్ని ఆయన అభినందించారు. సామాజిక వ్యాపారాలుచేసుకుంటున్న ఆర్యవైశ్యుల వ్యాపారానికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా వారి గౌరవానికి భంగం కలగకుండా వారికిఅండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపెంట సురేష్‌బాబు, తులసి వెంకట శివనారాయణ, భూపాళం నాగరాజరావు, చిన్ని బసవయ్య, వడ్లపూటి నాగభూషణం, టీడీపీ నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, రితేష్‌రెడ్డి పర్సనల్ పీఏ బిజివేముల రాజశేఖర్‌రెడ్డి, ఏవో సుధాకర్‌రెడ్డి, సింగసాని విజయ్‌కుమార్, సింగంశెట్టి వెంకటసుబ్బయ్య, షరీఫ్, రామక్రిష్ణ, శేఖర్‌రెడ్డి , శ్రీనివాసుల రెడ్డి, నానబాల వెంకటేశ్వర్లు, గోపాల్‌తో పాటు పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

**వాసవిమాత అమ్మవారికి వస్త్రాలు సమర్పణ:** వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవంపురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంటు కార్పోరేషన్ స్టేట్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్యవాసవిమాత అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్న వారికి ఆలయ కమిటి సభ్యులుప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సత్కరించి ప్రసాదాలు అందించారు.





## శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి అత్మార్పణ దినోత్సవం సందర్భంగా పట్టు వస్త్రాలు



**పీలేరు జనవరి 31 ప్రభాతవార్త :**

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ఆర్యవైశ్యుల సంఘం పిలుపుమేరకు తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శుక్రవారం పీలేరు పట్టణంలోని నెహ్రూ బజారు శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో అత్యంత భక్తిశ్రద్ధలతో అభిషేకం, హోమం తోపాటు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ లోక కళ్యాణం అహింస త్యాగనిరతిని ప్రపంచానికి చాటి చెప్పిన జగజ్జనని, లోకపావని అమ్మవారిని స్మరించుకుంటూ, ఈ పవిత్రమైన సందర్భంలో సర్వతో ముఖాభివృద్ధికి అమ్మవారి అనుగ్రహం, ఆశీస్సులు అందరిపై ఉండాలని మనసారా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బలసా వేణుగోపాల్, ఉపాధ్యక్షులు మల్లికార్జున, సంయుక్త కార్యదర్శి రాజేష్ ,కార్యదర్శి రేవూరి సుధీర్, ట్రెజరర్ బాల సుబ్రమణ్యాం సంఘం నిర్వాహకులు, వాసవి, క్లబ్ కపుల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు

**పులివెందుల, జనవరి 31, ప్రభాతవార్త :**

పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో శుక్రవారం అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిపారు. కార్యక్రమానికి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేసు శ్రీనివాసులు వారి కుటుంబ సభ్యులు పూర్ణకలశంతో స్వాగతం పలికారు. అనంతరం వాసవి మాత ఆత్మార్పణ హోమ గుండం ప్రారంబించారు. అమ్మవారికి అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేసు శ్రీనివాసులు, డిస్టిక్ క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ మేడం దినేష్ కుమార్, వాసవి క్లబ్ రీజనల్ చైర్ పర్సన్ దిందుకుర్తి నాగభూషణం, జోనల్ చైర్ పర్సన్ సగళా మహేంద్ర బాబు, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ రొట్టెల వినోద్ కుమార్, వాసవి క్లబ్ సెక్రెటరీ మిట్ట మహేశ్వర్ గుప్త, క్లబ్ ట్రెజరర్ మెంటా హరికిషన్, వనిత క్లబ్ అధ్యక్షురాలు మేడ రత్నాలు, సెక్రెటరీ మేడ సునంద, ట్రెజరర్ జూటూరు సుమలత, వనిత క్లబ్ సభ్యులు, వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, మహిళ మండలి సభ్యులు పాల్గొన్నారు.



## వైభవంగా స్వామివారికి చతుష్టార్జనం



**తంబళ్లపల్లె జనవరి 31 ప్రభాతవార్త :**

తంబళ్లపల్లె మండలం కోసు వారిపల్లిలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర ఆలయంలో గురువారం రాజ గోపుర మహోత్సవాలలో భాగంగా ఉదయం ఆలయ సూపరింటెండెంట్ ముని బాల కుమార్ ఏఈఓ గోపీనాథ్ సారధ్యంలో ఆగమ అడ్వైజర్ శ్రీనివాస్ చార్యులు, కృష్ణ ప్రసాద్ భట్టార్, కృష్ణరాజు, రమేష్, ధనుష్ స్వాములు ఆలయ ముఖ ద్వారంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుని ఉత్సవ మూర్తులకు వేద మంత్రోచ్చారణల మధ్య వైదిక కార్యక్రమాలు, ధూప దీప నైవేద్యాలు సమర్పించి చతుష్టార్చన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ధ్వజ కుంభ ఆరాధన, హోమ కార్యక్రమాలు కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. సాయంత్రం చతుష్టార్చన, జలదివసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది నగేష్, నాగరాజు భక్తులు పాల్గొన్నారు.

## కన్యకా పరమేశ్వరి కి ఆత్మార్పణం దినోత్సవం



**మైదుకూరు, జనవరి 31, ప్రభాతవార్త:**

శ్రీ వాసవి మాత ఆత్మార్పణం దినోత్సవం పురస్కరించుకొని మైదుకూరు పట్టణంలో వెలసినటువంటి కన్యకా పరమేశ్వరికి దేవాలయంలో ఈ రోజు ఘనంగా పూజా కార్యక్రమాలు హోమాలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ఉదయం అమ్మవారికి సుప్రభాతం, పంచామృతం, ఉత్సవ విగ్రహానికి క్షీరాభిషేకం, నిర్వహించినారు అనంతరం గణపతి హోమం, నవగ్రహ హోమం, సుదర్శన హోమం, చండీ హోమం, మహా పూర్ణాహుతి, అనంతరం 5మంది కన్యకలతో అగ్నిగుండ ప్రవేశం వారి వెంట పెద్ద సంఖ్యలో భక్తులు, అగ్నిగుండంలో నడిచారు. అమ్మవారి మూలవిరాట్ అలంకరణ భక్తులందరినీ విశేషంగా ఆకట్టుకుంది. భక్తజనంతో ఆలయం వాసవి మాత నామస్మరణముతో ఆలయం మార్మోగిపోయింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ అధ్యక్షులు సూరిశెట్టి ప్రసాద్ గుప్తా, ఆర్యవైశ్య సభ ఉపాధ్యక్షులు ఏల్చూరి నరసింహ రావు, సెక్రటరీ దరిశా వరహాలు గారి సునీల్ కుమార్, క్యాషియర్ కటకం వెంకటసుబ్బయ్య, కార్యవర్గ సభ్యులు, జొన్నలగడ్డ శ్రీరాములు, కోట సంజీవ కుమార్, మల్లిపెద్దు హరనాథ్, శికాకోకుల గోపాలక్రిష్ణ, పేరూరు రాము, పబ్బతి వేణుగోపాల్, నాగేళ్ల శేషబాబు, అయ్యపు శెట్టి సురేంద్ర, పట్టణ ఆర్యవైశ్య పుర ప్రముఖులు, మహిళలు, ప్రజలు పాల్గొనిఅమ్మవారి ఆశీస్సులు పొందారు.

## కుష్టు వ్యాధిపై ర్యాలీ

**దువ్వూరు, జనవరి 31, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన దువ్వూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మరియు దువ్వూరు గ్రామం నందు కుష్టు వ్యాధి గురించి, స్పర్శ లెప్రసీ అవగాహణ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించి పాఠశాల విద్యార్థులకు అవగాహణ కల్పించారు. ఈ సంధర్భంగా డాక్టర్ వికసిత, డాక్టర్ ఎస్.రోషిణి, డాక్టర్ పీ.హేమలతలు మాట్లాడుతూ కుష్టు వ్యాధి మైకో బ్యాక్టీరియా లెప్రీ అనే క్రిమి వలన వ్యాధి కలుగుతుందని, దీనిని తొలిదశలో గుర్తించి మల్టీ డ్రగ్ తెరఫీ ద్వారా వ్యాధిని నయం చేయవచ్చు అన్నారు. అనంరతం సిబ్బందిచే ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి రాజగోపాల్, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ విజయకుమారి, ఆశ నోడల్ ఆఫీసర్ శాంతకుమారి, హెల్త్ సూపర్‌వైజర్ సువర్ణ, వీరాంజినేయులు, శివగంగరాజు, ఆసుపత్రి సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.



### ఘనంగా వాసవిమాత

## ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు





**రాజంపేట అర్బన్, జనవరి31 ప్రభాతవార్త**

శుక్రవారం వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. తెల్లవారుజామునచే ప్రత్యేక పూజలు అభిషేకాలతో అమ్మవారికి వేడుకలు ప్రారంభ మయ్యాయి. అనంతరం ఉత్సవ అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలను చేశారు. పంచ హారతులు ఇచ్చారు. అనంతరం అమ్మవారికి అగ్నిగుండ ప్రవేశ పూజలు నిర్వహించారు. పెళ్లికాని అమ్మాయిలు మహిళలు యువకులు పెద్ద ఎత్తున అమ్మవారి అగ్నిగుండంలో భక్తిశ్రద్ధలతో నడిచారు. మహిళలు అగ్నిగుండం సందర్భంగా జై మాత ,వాసవి మాత అంటూ భక్తి శ్రద్ధలతో జేజేలు పలికారు. అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమంకు ఆర్యవైశ్య సోదరులు పెద్ద ఎత్తున రావడం, ప్రధాన రహదారిలో నిర్వహించడంతో కొద్దిసేపు ట్రాఫిక్ అంతరాయం జరిగింది. భక్తులకు ప్రసాద వితరణ చేశారు. అనంతరం ఆర్యవైశ్యులకు అన్నసంతర్పణ జరిగింది.

## వైభవంగా అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం



**రామసముద్రం జనవరి31 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని బజారు వీధులో వెలసిన వాసవి మాత కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య కుటుంబం ఆధ్వర్యంలో అమ్మ వారికి పాలాభిషేకం, అన్నదానం కార్యక్రమం, విశిష్ట పూజలు ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య కుటుంబం ఆధ్వర్యంలో బజారు వీధిలోని వాసవి మాత కన్యకా పరమేశ్వరి అమ్మ వారి గుడిలో ప్రత్యేకంగా అమ్మ వారికి అలంకరణ అభిషేకాలు, పూజలు నిర్వహించి, అగ్నిగుండం ఏర్పాటు చేసి అమ్మ వారికి హారతి ఇచ్చారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్య వైశ్య కుటుంబ సభ్యులకు, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## సీతారాముల విగ్రహాలు ఊరేగింపు



**తొండూరు, జనవరి 31, ప్రభాతవార్త :**

తొండూరు మండలంలోని బూచుపల్లి గ్రామంలోని నడిఊరులో సీతారాముల లక్ష్మణ సమేత దేవాలయాన్ని నిర్మించారు. ఈ కార్యక్రమంలో సీతారాముల లక్ష్మణ విగ్రహాలను గ్రామంలోని వీధి వీధిలో పూజలు నిర్వహించి విగ్రహ ప్రతిష్టను చేయుటకు గ్రామ పెద్దలు నిర్ణయించారు. విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి గుడిలో శనివారం సీతారాముల కళ్యాణం చేయనున్నారు. ఈ కార్యక్రమంనకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అందరిని ఆహ్వానించారు. ఈ విగ్రహ ప్రతిష్ట సందర్భంగా శనివారము సీనియర్ విభాగముచే ఎద్దుల బండ లాగుడు పోటీలు నిర్వహిస్తున్నారు. పోటీలలో గెలిచిన ఎద్దుల యజమానులకు మొదటి బహుమతిగా రూ.లక్ష, రెండవ బహుమతిగా రూ.80వేలు, మూడో బహుమతిగా రూ.60 వేలు, నాలుగో బహుమతిగా రూ.40 వేలు, ఐదవ బహుమతిగా రూ.30 వేలు, ఆరో బహుమతిగా రూ.20 వేలు, 7వ బహుమతిగా రూ.10వేలు, ఎనిమిదవ బహుమతిగా రూ.6500, మిగిలిన వారికి కన్సోలేషన్ బహుమతి కింద రూ.5వేల రూపాయల చొప్పున అందజేయనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో చిన్న పెద్దలు ప్రజలందరూ కలిసి సీతారాములకు కాయ కర్పూరము సమర్పించుచున్నారు. అదేవిధంగా రేపు ప్రజలకు గుడి దగ్గర అన్నదానమును నిర్వహిస్తున్నారు.

## శ్రీ వాసవిమాతాకు పట్టు వస్త్రాలు



**కమలాపురం జనవరి 31 ప్రభాతవార్త**

శ్రీ వాసవి మాతా ఆత్మార్పణ పండుగ సందర్భంగా కమలాపురం నగర పంచాయతీ ఆర్య వైశ్య అమ్మవారిశాలను ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్య రెడ్డి దర్శించుకొన్నారు. అనంతరం అమ్మవారికి ఎమ్మెల్యే పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే ఆర్యవైశ్యులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి పండుగను ఘనంగా జరుపుకుంటున్న ఆర్య వైశ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ వాసవి మాతా ఆత్మార్పణ పండుగను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం శుభపరిణామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ నిర్వాహకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం



**చిట్వేలి, జనవరి 31, ప్రభాతవార్త:**

ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవతగా కొలిచే శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని చిట్వేలి గ్రామ అమ్మవారి శాలనందు ఆర్య వైశ్యులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. అర్చకులు ఉదయం అభిషేకం, అగ్ని హోమం ను భక్తిశ్రద్ధలతో చేపట్టారు. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలియుగంలో వెలసిన పార్వతి దేవి రూపంగా కొలిచే వాసవి మాతను పూజించడం వల్ల సంతోషం, సంపద, శక్తి, శ్రేయస్సు సమృద్ధిగా చేకూరుతాయని ఆలయ పెద్దలు తెలిపారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు.

## అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు



**ఖాజీపేట, జనవరి 31, ప్రభాతవార్త:**

ఖాజీపేట మండల పరిధిలోని హోటల్స్, లాడ్జీ మరియు దాబాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన సహించేది లేదని కఠిన చర్యలు తప్పవని సీఐ మోహన్ దాబా, హోటల్స్ మరియు లాడ్జీల యజమానులకు హెచ్చరించారు. శుక్రవారం నాడు వారిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి లాడ్జీలలో పేకాట, గ్యాంబ్లింగ్, మద్యపానం తదితర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే తీవ్రమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.